789) బౌళి

ప॥ నమో నమో దశరథనందన రామ । కమనియ్యయాగభాగకర్త రామ ॥

చ॥ కాకుత్స్నకుల రామ కౌసల్యాసుత రామ । శ్రీకరగుణోన్నత రామ ।
కాకాసురవైరి రామ కౌశికవత్సల రామ । భీకరతాటకాంతక బిరుద రామ ॥

చ॥ వారిధిబంధన రామ వాలిహరణ రామ । చారుహరకోదండభంజన రామ ।
ధారుణీజపతి రామ దశకంఠహర రామ । సారవిభీషణాభిషేచన రామ ॥

చ॥ అమరపాలిత రామ అయోధ్యాపతి రామ । సమరకోవిద రామ సర్వజ్ఞ రామ ।
విమల రామ వేంకటగిరి రామ । రమణ శరణాగతరక్షక రామ ॥